కథానిక

# లక్ష్మీ కటాక్షం

సి. పి. గుప్త

"చిత్రా! చిత్రా! ఎక్కడున్నావు?"

"ఇక్కడేవున్నానమ్మా" వంటింటి గోడ వెనుకనుండి సన్న కీచుగొంతు వినపడింది.

"నాన్నగారిని భోజనానికి పిలుచుకురా తల్లీ! ఆఫీసు టైము దాటిపోతోంది."

"అలాగే అమ్మా" అంటూ చిత్ర తండ్రి గదిలోకి పరుగెత్తింది. "అమ్మ బువ్వకు పిలుస్తోంది రా నాన్నా" అంటూ తండ్రి చెయ్యి పట్టుకొని లాగింది.

రాము కూతుర్ని ఎత్తుకొని ముద్దిడుకుంటూ వంటగదిలోకి నడిచాడు. కమల ఒక అరడజను బోండాలు, ఒక కప్పులో సేమ్యా పాయసం తెచ్చి వడ్డించడం చూచేటప్పటికి రాముకు ఆశ్చర్యమేసింది. కమల ఒక చిరునవ్వు నవ్వి "యివ్వాళ చిత్ర పుట్టినరోజు గదండీ" అన్నది.

"అరె! చిత్ర పుట్టిన రోజా! ఆ మాట ముందే ఎందుకు చెప్పలేదు? దానికి రాకింగు హార్సు తెచ్చిస్తానన్నానే!" అన్నాడు రాము.

"అవున్లే నాన్న! మీరెప్పుడూ అలానే చెబుతారు" అన్నది చిత్ర ఏడుపు గొంతుతో.

"సాయంత్రం యింటికి వచ్చేటప్పుడు తప్పకుండా తెస్తాగా" అని బుజ్జగించాడు రాము.

"యివ్వాళ మర్చిపోతే రేపు ఆఫీసు కెళ్ళనివ్వను" అంటూ బుంగ మూతి పెట్టింది చిత్ర. రాము హృదయం ద్రవించి పోయింది. రోజూ తెస్తానని ఆశ చూపుతున్నాడేగాని ఒక్కరోజు గూడ తేలేక పోయాడు ఆ గుర్రాన్ని. తన జీతంలో ఆ యిరవై రూపాయలు మిగిలించాలని, చిత్రకు రాకింగ్ హార్సు తెచ్చి పెట్టాలని, ఎన్నోసార్లు ప్రయత్నం చేశాడు! కాని మిగల్చలేక పోయాడు. రాము నిరుత్సాహ పడలేదు; ఎప్పుడూ ఉత్సాహంగానే వుండేవాడు; ఎప్పుడో ఒకసారి తనకు అదృష్టం రాకపోదనీ లక్ష్మీకటాక్ష వీక్షణాలకు తాను పాత్రుడు కాకపోడనీ రాము దృఢ విశ్వాసం. ఆ నమ్మకంతోనే ఆనాటికానాటికి పెరిగిపోతున్న ధరలతోనూ, చాలీ చాలని రేషన్లతోనూ కష్టభూయిష్ఠమైన జీవితాన్ని వుత్సాహంగా గడిపేందుకు యత్నించేవాడు.

రాము ఒక్క దీర్ఘమైన నిట్టూర్పు విడిచి ఆఫీసుకు బయలుదేరాడు. దారిలో కాఫీ హోటల్లో టైము పదింపావు అయింది. ఇంకా తాను రెండు మైళ్లు నడవాలి! ఇవ్వాళ ఎటూ ఆలశ్యమౌతాడు. మానేజరు నాలుగు చీవాట్లు పెట్టకమానడు పిండి వంటలు తగలడంచేత భుక్తాయాసంగా వుంది. పైగా హృదయం బరువెక్కి వుంది చిత్రకు గుర్రం తెచ్చిస్తానని యీ రోజు గూడ అబద్ధం చెప్పానని రాముకు తెలుసు. కాని చిత్రను మోసం చేయ్యాలనే వుద్దేశంతో చెప్పింది కాదు. రాముకే గనక డబ్బు వుంటే తన బ్యాంకిదగ్గర టాయ్ పాలెస్ను అప్పట్లో కొనేసేవాడు. ప్రతి రోజూ తా నాశిస్తున్న అదృష్టంకొరకెదురుచూస్తూనే వున్నాడు. కాని ఒక్క రోజూ తన కల రూపొందింది కాదు.

స్వేదమయమైన దేహంతో రొప్పుతూ బ్యాంకి చేరుకునేప్పటికి పదీ ముప్పావిక అయింది. ప్రతి కౌంటరు దగ్గర గుంపులు కూడి వున్నారు. తన కౌంటరుదగ్గర గూడ ఇరవై మందికి పైగానే డబ్బు చెల్లించేందుకు చేరారు మానేజరు కూడ అక్కడే నుంచోనివున్నాడు రాము కేసి తీక్షణంగా చూశాడు, కాని కౌంటరు దగ్గర జనం గూడి వుండటంచేత కోపాన్నంతా మింగేశాడు. రాము మానేజరు వైపు చూడకుండానే వెళ్ళి తన జీర్ణమైన గొడుగు స్తంభానికున్న మేకకు తగిలించి తన పనిలో లీనమైపోయాడు.

పన్నెండు గంటలయ్యేటప్పటికంతా రాము కౌంటరుదగ్గర జనం తగ్గిపోయారు. డబ్బు చెల్లించే వాళ్ళంతా చెల్లించేసి వెళ్ళి

పోతూరు. కొంచెం సేపలా కుర్చీమీదనే వాలి పోవా అనుకొంటున్నాడు రాము ఇంతలోనే "రామూ!" అన్న పిలుపు వినబడింది. ఇంకో కౌంటరు దగ్గరున్న గోపాలు "రామూ! యీ మెయిలులో మా బావగారు వస్తున్నారు. స్టేషనుదాకా పోయి వారిని ఇంటికి పంపి వచ్చేస్తాను. కొంచెం సేపు ఇలా చూస్తుంటావు గదూ?" అని అడిగాడు. రాముకి కాదనే స్వభావం కాదు. లేచిపోయి స్నేహితుడి కౌంటరు దగ్గర కూచున్నాడు. ఎదురుగా వున్న కిటికీ గుండా బజార్లో వున్న రేడియో షాపులోకి చూస్తున్నాడు. "రెండు వందల నలభై ఒకటో టోకన్ చెక్కు వచ్చిందాండి" అన్న మధుర స్వరం విని తిరిగి చూశాడు. మల్లె పూవులాంటి తెల్ల చీరతో హాస్పిటల్ నర్సు అచ్చమ్మ నుంచోనుంది. అచ్చమ్మ టోకన్ చూపుతూ ఒక మందస్మితం చేసింది రాము ఒళ్లు జలదరించిపోయింది. ఆహా! ఏమి అందం! నిజంగా నర్సింగు ఆడవాళ్ళకే తగిన పని! తన ముందువున్న చెక్కులన్నీ చూస్తాడు "రెండు వందల నలభై ఒక్కటా! యింకా రాలేదు" అంటుండగనే ప్యూను చెక్కు తీసుక వచ్చి యిచ్చాడు. "ఆం 241 ఇదిగో వచ్చింది. ఏ నోట్లివ్వమన్నారు? ఒకట్లా? పదులా? వందలా?"

"వందలా?" నమ్మలేని దానికి మల్లె ప్రశ్నించింది నర్సు. "వంద అవసరం లేకపోతే పదులే ఇస్తాను" అంటూ యిరవై పది రూపాయల నోట్లు ఒక ఒక్క రూపాయనోటు తీసి చా[illegible]నికి మల్లె చెక్కుమీద గుర్తువేసి అందించాడు. ఆ నోట్లన్నీ ఎంచుకోకుండానే చుట్ట చుట్టి తన సంచిలో తురిమింది నర్సు తనమీద వున్న విశ్వాసానికి రాము వుబ్బిపోతాడు. ఆతనిపై ఒక చిరునవ్వు విసిరేసి వెళ్ళిపోయింది నర్సు. ఆ క్షణాన టైఫాయిడ్ వస్తే యెంత బాగుంటుంది! వెళ్ళి హాస్పిటల్లో చేరవచ్చు. ఆ సుందరి సపర్య లభిస్తుంది.

"థాంక్సు రాము. టైములోపలే వచ్చాననుకొంటాను" అన్న స్నేహితుడి పిలుపుతో రాము ఆలోచనా పరంపర ఆగిపోయింది. "ఫరవాలేదు. పైగా నేను చేసిన పనిగూడ యెక్కువ లేకపోయింది. 201 రూపాయల చెక్కుకుమాత్రం పైకం ఇచ్చేశాను" అన్నాడు రాము. "ఎవరిదా చెక్కు" ఆదుర్దాగా అడిగాడు గోపాలు. "హాస్పిటల్ నర్సు అచ్చమ్మది." చెక్కు తీసుకొని చూసి "రామూ! ఇది రెండువందల ఒకటి గాదు. ఇరవై రూపాయలే!" అన్నాడు గోపాలు తెల్లపోతూ. రాము గుండెలు గుభేలుమన్నవి చెక్కు తీసుకొని చూశాడు. "ఇరవై రూపాయలు" అని అక్షరాలతో, రాసివుంది. కాని అంకె వేయడంలో యిరవైకి పక్కన గీత వుంటంచేత అక్షరాలు చూడకుండానే అంకెమాత్రం చూసి 201 అనుకొన్నాడు. రాము తల తిరిగిపోయింది. కోటు తగిలించుకొని గొడుగు తీసుకొన్నాడు. తన కౌంటరు కొంచెంసేపు చూస్తూవుండమని, హాస్పిటల్‌కు వెళ్లి ఆవిడను అడిగివస్తానని గోపాలుతో చెబుతున్నాడు.

ఇంతలోనే బ్యాంకి ముందు ఒక టాక్సీ కారు ఆగింది. దాంట్లోనుండి నలుగురు వ్యక్తులు దిగి లోపలకు వచ్చారు. నలుగురు మనుష్యులూ మోకాళ్ళవరకు నల్లని బుర్ఖాలు వేసుకొని వున్నారు. ఒకవ్యక్తి వాకిలిదగ్గర కాపలా వున్నాడు. పక్కన ముగ్గురూ అన్ని కౌంటర్ల దగ్గరకూ పోయి పైకం అంతా వూడ్చేశారు. రామువున్న కౌంటరుదగ్గరకు అజానుబాహువైన ఆకారం ఒకటి నల్లటి ముసుగుతో వచ్చింది. పెట్టెలోవుండే పైకం అంతా తీసుకొన్నాడు. తిరిగి పోవడంలో కుంజ పట్టుకున్నాడు ఆ కుంజనున్న మేకు వాడిచేతులో దిగబడింది. నెత్తురు వచ్చింది ఇదంతా రాము గ్రహిస్తూనే వున్నాడు. మరుక్షణం ఆ దొంగలు నలుగురూ టాక్సీ ఎక్కి మాయమైనారు. ఆ గడబిడలో రాము తన మాటే మరిచిపోయినా, రాముకు మళ్ళీ తన పొరపాటు జ్ఞాపకం వచ్చింది.

రాము హాస్పిటల్‌కు బయలుదేరాడు. దారిలో టాయ్ పాలెస్‌లో వున్న రాకింగ్ హార్సు అక్కణ్ణి చూసి వెక్కిరించింది. రాము బలవంతంమీద తలతిప్పేసుకున్నాడు గోడకు అతికించిన పోస్టరు కనిపించింది. "బ్యాంకిలో దొమ్మి. తుపాకిచూపి యాభైవేల రూపాయల దోపిడి. చోరుల్ని గురించిన ఆచూకీ తెల్పిన

వారికి 5 వేల రూపాయలు బహుమానం." ఆ పోస్టరులో వుంది. రాముకు తనమీద అసహ్యమేసింది. తన దగ్గరకు వచ్చిన ఆ బుర ఖావాణ్ణి అప్పుడే పట్టుకోనుంటే! ఇంతటి తనకా అదృష్టం వుండవద్దూ?

రాము హాస్పిటల్‌కు చేరుకొనే సరికి రాత్రి 7-30 అయింది. అచ్చమ్మ డ్యూటీలో లేదనీ వుదయంవస్తే కనిపిస్తుందనీ చెప్పారు కాళ్ళీడ్చు కుంటూ యింటికి చేరుకున్నాడు. రాము గుర్రాన్ని తెస్తాడనే ఆశతో మేలుకుని వుండేందుకు ప్రయత్నించింది చిత్ర. కాని, ఆ పనికూడా ఆశనిరాశ కావడం యిష్టంలేని నిద్రా దేవి జోలపాడి తన వళ్లోకి తీసుకుంది.

రాముకు ఎంత ప్రయత్నించినా ఆ రాత్రి నిద్రపట్టింది కాదు. మర్నాడు 7 గంటల కంతా హాస్పిటల్ దగ్గర హాజరైనాడు. అచ్చమ్మ హడావుడిగా లేక వేస్తోంది. "అంకడూ! ఏం చేస్తున్నావు? నిన్న మధ్యాహ్నం యెక్కడికి వెళ్లావు? ఇక్కడ పని నీతాతగాడు చేస్తాడను కొన్నావేం? పైవాళ్ళనుండి చివాట్లు తింటావు వుండు." "అకలీనాఖరి చెయ్యబోతుంటేకదూ? ఎవడికొక్కడాలి యీ పాడునౌఖరి" అన్నాడు అంకడు. "ఏమయిందేమిటి? ఆ దేమి ట్రా? చెయ్యెందుకలా వాచిపోయింది? గాయపడిం దేం? ఇలారా కట్టు కట్టిస్తాను" రాముని చూచి "క్షమించండి. ఒక్క నిమిషం" అన్నది. "ఫరవా లేదు. మీపని కానివ్వండి" అని రాము అంకణ్ణి ఆమూలాగ్రం పరిశీలించడంలో మునిగిపోయాడు. ఎక్కడ చూచాడు టనీ విగ్రహాన్ని? ఎక్కడో చూచినట్లు జ్ఞాపకం. ముఖం గుర్తులేకపోయినా భారీ విగ్రహం బుర్రలో తిరుగుతూంది. మనో వీధిలో వొక్క మెరుపు మెరిసింది. నిన్న బ్యాంకి బందిపోటులో తన కౌంటరు దగ్గరకు వచ్చింది విగ్రహమే! ఇంకా అనుమానమెం దుకూ? అదే కుడిచెయ్యి గాయపడింది. పైగా అంకడి జవాబు తన అనుమానాన్ని బలపర చింది. ఏదిప్పుడే వెళ్ళిపోయేటట్టున్నాడు గాడిద. రాముకు హృద్వేగం జాస్తయింది. వెంటనే టెలిఫోను దగ్గరకు పరుగెత్తి ఏదో నంబరు పిలిచి మాట్లాడి మళ్ళీ అచ్చమ్మ దగ్గరకు వరుగెత్తాడు.

అచ్చమ్మ సమాధానం రామును హతాశుణ్ణి చేసింది. "మీరు 201 రూపాయ లిచ్చారా? దాన్ని నేను చూడనేలేదు సుమండి. స్నేహితు రాలికి యిరవైరూపాయ లివ్వాల్సి మీరిచ్చిన పైకం అలాగే యిచ్చేశాను. ఆవిడను అడిగితే గాని తెలియదు." అని వెళ్ళిపోయింది. అంత సౌందర్యంలో ఎంత మోసందాగి వుంది!

అచ్చమ్మ సమాధానం రామును ఆపాద మస్తకం కంపించి వేసింది. నిరుత్సాహంగా భయపడుతూ భయపడుతూ బ్యాంకికిపో యాడు. మేనేజరు ప్రశ్నేటూ క్షమించడు. నానాచివాట్లు పెడ్తాడు. అన్నిటినీ ఎదు ర్కొండుకు సిద్ధమయే వెళ్ళాడు. కాని రాము తనకళ్లను తానే నమ్మలేకపోయాడు. మానే జరు రౌద్రాకారానికి బదులు దరహాసం చేస్తున్న శాంతాకారం చూచేప్పటికి రాముకు అత్యాశ్చర్యం వేసింది. దూషణకు బదులు మానేజరు ఇలా భూషించాడు: "కంగ్రాట్యు రామూ! అంకడంతా చెప్పేశాడు. అపహ రించబడిన ధనమంతా చిక్కిపోయింది. నీ పొర పాటును క్షమించడమే గాకుండా వాగ్దానం చేసిన బహుమతి 5000 రూపాయలు యిచ్చేస్తు న్నాను." అంటూనోట్ల కట్టల్ని అందిచ్చాడు మానేజరు.

రాముకు మతిపోయినట్లయింది. ఇన్నాళ్ళ బట్టీ కలలు కంటున్న అదృష్టం ఈ వేళ రూపం దాల్చింది ఇదివరకంతా తనముఖం చూడని లక్ష్మి యీరోజు తనమీద ఒక మంద హాసం విసిరింది. మానేజరుకు థాంక్సు చెబుతూ నోట్ల కట్టల్ని అందుకొన్నాడు. తనకులభించిన ఆ అదృష్టాన్ని అనుభవించేందుకు రెండు రోజులు శలవు గూడ యిచ్చాడు మానేజరు.

బ్యాంకినుండి సరాసరి బాయ్‌పాలెసుకు వెళ్ళి చిత్రకు రకరకాల బొమ్మలు కొన్నాడు. పెద్దపెద్ద షాపులకు వెళ్ళి కావలసిన వస్తువు లన్నీ కొనేశాడు. టాక్సీలో యింటికి చేరు కొన్నాడు. రాకింగు హార్సుచూచి చిత్ర గంతు లేసింది. మంచి ఖరీదైన చీరెల్ని చూచేప్పటికి కనల ఆనందానికి అంతులేకపోయింది.

(ఒక ఆంగ్లకథకు అనువాదం)